www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
బుధవారం 05.02.2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు
జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను.
తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు..
సమకాలీన రాజకీయాలు, సామాజిక
అంశాలపై అవగాహన ఉండి..
రాయగల వారికి 'కలంజ్యోతి'
సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003

- బీసీ రిజర్వేషన్ పై చిత్తశుద్ధి లేదు
- రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలి
- బీసీలకు 45 శాతం రిజర్వేషన్లు పెంచాలి

కలంజ్యోతి, హైదరాబాద్ : రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టిందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఆ నివేదికపై మంగళవారం అసెంబ్లీలో చర్చ పెడుతోందని చెప్పారు. అసెంబ్లీలో చర్చ సందర్భంగా బీజేఎల్పీ కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ కులగణనకు తెర లేపిందని, అసెంబ్లీలో చర్చ పెడుతోందని మండిపడ్డారు. బీసీలకు 45 శాతం రిజర్వేషన్లు పెంచాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా అని ప్రశ్నించారు. వాటిని నెరవేర్చకుండా కులగణన పేరుతో ఇన్నాళ్లు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కులను సాకుగా చూపి తప్పించుకునే ప్రయత్నం చేశారన్నారు. ప్రస్తుత కేబినెట్‌లో ఎంత మంది బీసీలకు మంత్రి పదవులు దక్కాయో చెప్పాలన్నారు. కేవలం స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కుల గణన చేపట్టారని ఆరోపించారు. గతంలో సకల జనుల సర్వే చేయించిన మాజీ సీఎం కేసీఆర్ ఆ నివేదికను ఇప్పటి వరకు బయట పెట్టలేదని ఏలేటి అన్నారు.



# రాజకీయ లబ్ధికోసమే కులగణన

## బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



కులగణన, ఎస్సీ వర్గీకరణతో

## తెలంగాణ రోడ్ మ్యాప్

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- కుల గణనతో చరిత్ర సృష్టించాం
- సమగ్ర కుటుంబ సర్వే లెక్కల్ని బీఆర్ఎస్ దాచిపెట్టింది
- తమ సర్వే వివరాలు భవిష్యత్తులో కార్యక్రమాల అమలుకు ప్రామాణికంగా తీసుకుంటాం
- రాష్ట్రంలో 76 శాతం బీసీ, ఎస్సీ మైనార్టీలకు న్యాయం జరుగుతుంది
- మీడియాతో ముఖ్యమంత్రి చిట్ చాట్

2లో

రోడ్డు ప్రమాదంలో

## ఎస్ఐ శ్వేత మృతి



జగిత్యాల జిల్లా పోలీస్ డీసీఆర్‌బీలో ఎస్సైగా పని చేస్తున్న శ్వేత

2లో

కలంజ్యోతి
బుధవారం 05.02.2025




## మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలను

# సిద్ధం చేయాలి

### మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**కలంజ్యోతి, మంచిర్యాల :**
జిల్లాలోని మంచిర్యాల మున్సిపాలిటీని ప్రభుత్వం కార్పొరేషన్ గా ప్రభుత్వం మార్చింది. కార్పొరేషన్ పరిధిలో మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు జీఎస్ఐ ఆధారిత ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టౌన్, కంట్రీ ప్లానింగ్ శాఖహైదరాబాద్ అదనపు సంచాలకులు రమేష్ బాబు, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ శివాజీ లతో కలిసి సంబంధిత అధికారులకు మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనల రూపకల్పనపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్ గా నవీకరించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో డ్రోన్ సర్వే ద్వారా సంబంధిత వివరాలను సేకరించినట్లు తెలిపారు. సంబంధిత శాఖల ద్వారా కార్పొరేషన్ రూపకల్పనతో పాటు నివాస ప్రాంతాలు, పారిశ్రామికంగా, వ్యాపార పరంగా అభివృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ఆమోదిత ముసాయిదా ప్లాన్ ను ప్రచురించి అభ్యంతరాలు, ఫిర్యాదులు, సలహాలు స్వీకరించి, అనంతరం తుది ప్రణాళికను నిర్ధారించి అమలు చేసే దిశగా కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మాస్టర్ ప్లాన్ సంబంధించి వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శాఖల వారిగా అందించాల్సిన సమాచారం, విధులు, బాధ్యతలు, వివిధ అంశాలను వివరించడం జరిగింది. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో

# ఎస్ఐ శ్వేత మృతి


**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లాలోని గొల్లపల్లి మండలం చిల్వాకోడూరు వద్ద కారు, ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో జగిత్యాల జిల్లా పోలీస్ డీసీఆర్‌బీలో పని చేస్తున్న ఎస్ఐ శ్వేతతో పాటు ద్విచక్రవాహనంపై ఉన్న వాహనదారుడు స్పాట్ లోనే దుర్మరణం చెందిన ఘటన చోటచేసుకుంది. ధర్మారం నుంచి జగిత్యాలకు వస్తున్న ఎస్ఐ శ్వేత ముందుగా వస్తున్న ద్విచక్రవాహనం రెండు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు ఇద్దరు మృతి చెందారు. కారు అతి వేగంగా ఉండటంతో ప్రమాదం జరిగిన వెంటనే కారు రోడ్డుకు కిందికి దూసుకెళ్లింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాలను జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి పోస్ట్ మర్డర్ కోసంతరలించారు. డీసీఆర్‌బీ జగిత్యాలలో పని చేస్తున్న ఎస్ఐ శ్వేత గతంలో కోరుట్ల, వెల్గటూరు, కథలాపూర్, పెగడపల్లి ఎస్ఐగా పని చేశారు.

## కులగణన, ఎస్సీ వర్గీకరణతో

# తెలంగాణ రోడ్ మ్యాప్

**కలంజ్యోతి, హైదరాబాద్ :**
దేశ వ్యాప్తంగా కుల గణన, ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ నుంచి రోడ్ మ్యాప్ ఇస్తున్నట్లు వ్యాఖ్యానించారు. తెలంగాణలో కులగణన చేయడం ద్వారా చరిత్ర సృష్టించామన్నారు. దేశ చరిత్రలోనే తెలంగాణలో చేసిన కులగణన అధికారిక సర్వే అని.. దేశానికే ఇది రోల్ మోడల్ అని చెప్పుకొచ్చారు. మంగళవారం అసెంబ్లీలో మీడియాతో చిట్ చాట్ చేసిన సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. 1931లో జరిగిన కులగణన తర్వాత దేశంలో మళ్లీ కులగణన జరగలేదని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తైన కూడా ఒక్కసారి కూడా కులగణన జరపలేదని చెప్పుకొచ్చారు. 2014లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు ఎక్కడ ఉన్నాయో చేసిన ఆ పార్టీ నేతలే చెప్పాలన్నారు. అసలు సర్వే ఎవరు చేశారో ఎందుకు చేశారో ఎవ్వరికీ చెప్పలేదన్నారు. అధికారికంగా సర్వే చేస్తే వివరాలను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. దేశ చరిత్రలో తాము చేసింది అధికారిక కులగణన సర్వే సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తాము నిర్వహించిన కులగణన సర్వే నివేదికలను భవిష్యత్తులో కార్యక్రమాల అమలుకు ప్రామాణికంగా తీసుకుంటామని చెప్పారు. రాజకీయాల కోసం కులగణన చేయలేదని వివరణ ఇచ్చారు. తాము చేపట్టిన ఈ కార్యక్రమంతో రాష్ట్రంలో ఉన్న 76 శాతం బీసీ,ఎస్సీ మైనార్టీలకు న్యాయం జరగనుందని ధీమా వ్యక్తం చేశారు. కులగణనపై బీఆర్ఎస్ ఆరోపణలు, విమర్శలను తాము పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభకు రాకుండా తప్పించుకుని తిరుగుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం ఏ పని చేసినా చిత్తశుద్ధి లేకుండానే ముందుకు సాగిందని ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసమే కేసీఆర్ కుటుంబం సర్వేపై కూడా విమర్శలు చేస్తున్నారన్నారు. తమ కులగణన సర్వే ద్వారా 56 శాతం మంది బీసీలు, 17 శాతం మంది ఎస్సీలు రాష్ట్రంలో ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వర్గీకరణ జరగాలని ఎప్పటి నుండో మాదిగ, మాలలు పోరాటం చేస్తున్నారని సీఎం అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీంకోర్టు తీర్పు, కమిషన్ నివేదిక, సబ్ కమిటీ నివేదిక సూచన ప్రకారం తాము ముందుకెళ్తామని సీఎం సూచనప్రాయంగా తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టిన కులగణనతో అన్ని రాష్ట్రాల్లో కులగణన చేయాలని ప్రధాని మోదీపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే రిపోర్టుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సభలో ప్రవేశపెట్టే డాక్యుమెంట్ భవిష్యత్ లో ఎపుడైనా రిఫరెన్స్ డాక్యుమెంట్ అవుతుందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉపసంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు.




VEDMA BHOJJU
MLA Khanapur - 006 (ST) Constituency
Telangana Oil Palm Advisory Committee Member
Telangana Tribal Welfare Advisory Committee Member
Lr.No.03/MLA/Khanapur/2025, dt:07.01.2025.
To
Smt Konda Surekha Garu,
Hon'ble Minister for Environment & Forest, Endowment
Government of Telangana,
Dr.B.R.Ambedkar, Secretariat,
Hyderabad.



## కవ్వాల్ అభయారణ్యం నుంచి

# రాత్రి ప్రయాణాలకు అనుమతి

**కలంజ్యోతి, నిర్మల్ :** జన్నారం కవ్వాల్ అభయారణ్యం పరిధిలోని అటవీ శాఖ చెక్ పోస్టుల వద్ద రాత్రి తొమ్మిది గంటల నుంచి తెల్లవారు ఆరు గంటల వరకు వాహనాల రాకపోకలను అడ్డుకొంటున్న అటవీ అధికారుల చర్యలకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అడ్డుకట్ట వేశారు. రాత్రి వేళల్లో వాహనాల రాకపోకలను అడ్డుకోవద్దని సంబంధిత జిల్లాల అటవీ అధికారుకారులకు సూచనలు జారిచేయాలని రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మంత్రి కొండా సురేఖను కలిసి రాత్రి వేళల్లో అటవీ చెక్ పోస్టుల వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి ఎఫ్డీపీటీ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే ప్రాతినిధ్యంపై స్పందించిన మంత్రి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని రాత్రి వేళల్లో వాహనాల రాకపోకలకు అనుమతించాలని పీసీసీఎఫ్‌కు ఆదేశించారు.

# మల్లేష్ గౌడ్‌కి శుభాకాంక్షలు

**కలంజ్యోతి, నర్సాపూర్ :** భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన వాల్డాస్ మల్లేష్ గౌడ్ కి శివ్వంపేట మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మల్లేష్ గౌడ్ ని శివ్వంపేట మండల అధ్యక్షుడు పెద్దపులి రవి, మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగిరేల కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రావు, ఎరుకల భిక్షపతి, మాజీ సర్పంచ్ గోపియా నాయక్, నాగేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, గిరి, కుమార్, దుబ్బ శేఖర్, చిన్న కృష్ణ, శంకర్, కృష్ణ, సుధాకర్, మహేష్, నాగరాజు, కిషోర్ రెడ్డి, రత్నాకర్, శ్రీకాంత్, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రధాని మోదీతో బీజేఎల్పీ నేత ఏలేటి

బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట సతీమణి కవితా రెడ్డి, కుమారుడు, కూతురు, అల్లుడు ఉన్నారు.

– కలంజ్యోతి, నిర్మల్



## అర్హులందరికీ పరిహారం
### కలెక్టర్ కుమార్ దీపక్

**కలంజ్యోతి, మంచిర్యాల :** మంచిర్యాలవరంగల్ఖమ్మం విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163 నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారులు నుండి అక్విటెన్సీ తీసుకొని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ దొంగకు శనివారం వస్తే పండగే!

### వరస చోరీలను ఛేదించిన పోలీసులు

**కలంజ్యోతి, నిర్మల్ :** ఆ దొంగకు శనివారం వస్తే పండగే. అదే సమయంలో పోలీసులకు అదో సవాల్. గత కొన్ని రోజులుగా పలు ప్రాంతాల్లోని దేవాలయాల్లో శనివారం రోజుల్లో వరస దొంగతనాలతో హడలెత్తించిన వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. భైంసా పరిసరాల్లోని నరసింహస్వామి, హనుమాన్, సంతోషిమాత, బాలాజీ దేవాలయాల్లో హిమ వైన్స్ షాపు దొంగతనం కేసులతో ప్రమేయం ఉన్న నిందితుని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు ఎస్పీ జానకి షర్మిల విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నిందితుడు విజయ్ షిండే @ అశోక్ ను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ దొంగతనంలో సుమారు 3.150 కిలో గ్రాముల వెండి సొత్తు, మూడు మాసాల బంగారాన్ని స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ నిందితుడు అశోక్ స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు. ఐతే గత కొంత కాలంగా మహారాష్ట్ర నాందేడ్ జిల్లా బలరాం పూర్ లో భార్యతో కలిసి నివసిస్తున్నాడన్నారు. వరుస దొంగ తనాలతో హడలెత్తించిన నిందితుని భార్యతో పాటు, వ్యాపారిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన






భైంసా సబ్ డివిజన్ ఏ ఎస్పీ అవినాష్ కుమార్, భైంసా టౌన్ ఇన్స్పెక్టర్ గోపీనాథ్. ఎస్ఐ. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, పీపీలు ప్రమోద్, హరిబాబు, అంబదాస్, సుభాష్, శివరాజ్, శరత్ చంద్ర, మహిళా కానిస్టేబుళ్లు అనిత, సంగీత,హోమ్ గార్డ్ గంగారావ్ లను జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల అభినందించారు.



## దుర్గమ్మను దర్శించుకున్న రాణా ప్రతాప్‌రెడ్డి

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** చెన్నారావుపేట మండలం అమీనాబాద్ పత్తి నాయక్ తండలో దుర్గమ్మగుడి పండుగకు హాజరై దుర్గమ్మ తల్లిని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ దుంక దువ్వ రంజిత్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మురారి విజయ్, బానోత్ వెంకన్న, బానోత్ దయాకర్, కేసరి సాంబ రాజు, కాటి హరీష్, పాల్ పియా శశిధర్ , పడదాం హరికృష్ణ, కారెట్ల గణేష్, లవన్ శ్రీను, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వైభవంగా మహాలింగార్చన!

**కలంజ్యోతి, వేములవాడ :** వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ వీధిలో గల ఉప్పుల రవిప్రసాద్ వారి సోదరులు కుటుంబ సభ్యులు ప్రతి ఏటా వసంత పంచమి నిర్వహించే విధంగా 25వ సారి మహాలింగార్చన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడలో కొలువైన శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి భక్తిశ్రద్ధలతో నిష్ఠ నియమాలతో గత 25 సంవత్సరాలుగా శివ దీక్షను స్వీకరిస్తున్నట్లు తెలిపారు , ప్రతి ఏటా వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని తమ నివాసంలో మహాలింగార్చన ఏర్పాటు చేసి విచ్చేసిన స్వాములకు స్వామివారి తీర్థప్రసాద్ తో పాటు బిక్ష ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని , స్వామివారి కృపాకటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలు అలాగే అందరూ కూడా బాగుండాలని వేడుకున్నట్లు తెలిపారు మహా లింగార్చన కార్యక్రమానికి గురుస్వాములు శివదీక్షాపరులు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## నేడు ఐటీఎఫ్ ఆధ్వర్యంలో
# బద్దిపోచమ్మ బోనాలు

**కలంజ్యోతి, వేములవాడ :** యూట్యూబ్, గూగుల్ తల్లి బోనాల పండగను నేడు వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఫౌండేషన్ సభ్యుడు మారం ప్రవీణ్, మహమ్మద్ రఫిక్, రంగు అనిల్, నాగం పరుశురాం, దుర్గం మహేష్, నాగం మురళీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రేండళ్ల క్రితం యూట్యూబ్, గూగుల్ తల్లి తరుపున కళాకారులతో పెద్ద ఎత్తున బోనాల జాతర జరుపుకున్నామన్నారు. బుధవారం నిర్వహించనున్న వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూట్యూబ్ కళాకారులు హాజరై.. బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఫోక్ నటీ నటులు స్నేహాశర్మ, నాగలక్ష్మి, నీతూ క్విన్, వర్షిణి, లాస్య స్మైలి, డింపుల్ మౌనిక తో పాటు పలువురు నటీనటులు, కళాకారులు, టెక్నీషియన్లు పాల్గొననున్నారు.



# సహస్ర ఫౌండేషన్ సేవలు సమాజానికి అవసరం

**కలంజ్యోతి, వరంగల్ :** సహస్ర ఫౌండేషన్ సేవలు సమాజానికి ఎంతో అవసరమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాక మాధవరావు అన్నారు. వరంగల్ జిల్లా సంగెం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సహస్ర ఫౌండేషన్ ఫౌండర్ పాత్తేపు ప్రవీణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి రూ.7వేలు విరాళం అందించి మధ్యాహ్న భోజనాన్ని సహస్ర ఫౌండేషన్ టీంతో స్వయంగా విద్యార్థులకు వడ్డించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనానికి అయ్యే ఖర్చు విద్యార్థులు కోసం ప్రత్యేకంగా అందించడం చాలా గొప్ప విషయమన్నారు. దీని ద్వారా నిరుపేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బండి విజయనిర్మల, పొలాబోయిన భరత్, సాయి, మణి, శివ, వినయ్, మామిండ్ల బుచ్చిరెడ్డి, పవన్ కుమార్, రాజ్ కుమార్, సుధీర్ కుమార్, కుమారస్వామి, యాకసాయిలు, అనిల్ కుమార్, చిరంజీవి, మాధవి, అక్రమ్ అలీ, కుమారస్వామి, పద్మ, రమాదేవి, సదయ్య, లక్ష్మి, సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై అవగాహన ఉండాలి

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిలాష మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. దీని ప్రధాన ఉద్దేశ్యం క్యాన్సర్ గురించి అవగాహన పెంచడం, నివారణా చర్యలను ప్రోత్సహించడం, ఈ వ్యాధితో పోరాడుతున్న వారిని ప్రోత్సహించడమేనని తెలిపారు. నిరంతర వ్యాయామం, చక్కని ఆరోగ్య అలవాట్లను పాటించడం ద్వారా క్యాన్సర్ కు దూరంగా ఉండవచ్చన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అనేక ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లు, ఆరోగ్య సంరక్షణ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రజలు వీటిని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలి సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక, వైద్యులు శ్రీనివాస్, తహసీల్దార్ మల్లేష్, ఎంపిడిఓ సురేష్, ఆసుపత్రి సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




# గురజాల వద్దు.. చెన్నారావుపేట ముద్దు

**కలంజ్యోతి, నర్సంపేట :** 'గురజాల వద్దు.. చెన్నారావుపేట ముద్దు..' అని పాత ముగ్దుంపురం గ్రామస్తులు సమావేశమయ్యారు. గత ప్రభుత్వము తమ గ్రామాన్ని నర్సంపేట మున్సిపాలిలో కలిపింది. దీంతో పట్టణం దూరభారంకావడంతో తిరిగి చెన్నారావుపేట మండలంలో కలపాలని అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి గ్రామస్తులందరూ వినతిపత్రం అందజేశారు. స్పందించిన పెద్ది చెన్నారావుపేట మండలంలో కలిసే విధంగా జీవో ఇప్పించారు.. ఇప్పుడు రానున్న స్థానిక ఎన్నికల్లో తమ గ్రామాన్ని గురిజాల గ్రామంలో ఎంపీటీసీకి కలిపారు. దీంతో స్థానికులు 'గురజాల వద్దు.. మాకు చెన్నారావుపేట ముద్దు' అని పాత మగ్గంపురం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. చెన్నారావుపేట గ్రామంలో రెండు ఎంపీటీసీ స్థానాలను ఏర్పాటు చేసి తిరిగి చెన్నారావుపేటలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏకపక్ష నిర్ణయం తీసుకోని గురిజాలలో కలపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెన్నారావుపేట నుంచి గ్రామాన్ని వేరు చేస్తే ఆందోళన ఉద్రితం చేస్తామని, రోడ్లపైకి ఎక్కి ధర్నారాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య, మాజీ ఉప సర్పంచ్ మేకల సదయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సయ్యద్ బషీర్, పోలెపల్లి రమేష్, మాజీ గ్రామ అధ్యక్షులు నాంపల్లి మల్లయ్య, నాంపల్లి సమ్మయ్య, మైదం బాబుసయ్యద్, అంకుస్, సుంకరి సురేష్, అలువాలా స్వామి తదితరులు పాల్గొన్నారు.



# మహాకుంభ్ యాత్రలో భీమదేవరపల్లి భక్తులు

**కలంజ్యోతి, భీమదేవరపల్లి : మహాకుంభమేళా యాత్రకు భీమదేవరపల్లి మండలం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ప్రయోగ రాజ్, కాశీ, ఉజ్జయిని, ఓంకారేశ్వర జ్యోతిర్లింగం తదితర ప్రదేశాలను సందర్శించారు. యావత్తు ప్రపంచం ఆసక్తిగా తిలకిస్తున్న మహా కుంభమేళా యాత్ర మరువలేదని చెప్పారు. యాత్రలో జరిగిన దర్శనాలు, మధుర జ్ఞాపకాలను ఒకరినొకరు నెమరు వేసుకున్నారు. ఈ యాత్రలో శంకర్, రాజేందర్, విజయ్, భాస్కర్, జగన్, రాజేందర్, గుడికందుల రమేష్, శ్రీధర్, వెంకట్, స్వామి తదితరులు పాల్గొన్నారు.**



Cinema కలంజ్యోతి
బుధవారం 05.02.2025



# అంజలి చాలా హాట్ గురూ!

టాలీవుడ్ బ్యూటీ అంజలి 'షాపింగ్ మాల్' సినిమాతో పరిచయం అయి 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత వరుస ఆఫర్స్ రావడంతో బాలకృష్ణ, వెంకటేష్, పవన్ కళ్యాణ్ వంటి స్టార్స్ సరసన నటించి మెప్పించడంతో పాటు తన క్రేజ్‌ను పెంచుకుంది. కొద్ది కాలంగా టాలీవుడ్ ఇండస్ట్రీలో రాణిస్తుంది. అంజలి నటించిన మరో మూవీ 'మద గజ రాజా' ఏకంగా 12 ఏళ్ల తర్వాత జనవరి 12న విడుదలై బ్లాక్ బస్టర్ హిట్‌ను అందుకుంది. తాజాగా, అంజలి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కొన్ని ఫొటోలను షేర్ చేసింది. ఇందులో లైట్ పింక్ కలర్ చీరలో కనిపించింది. ఇందులో ఆమె ఉప్పొంగే ఎద అందాలతో నడుము చూపిస్తూ యువతకు హీట్ పుట్టేలా చేసింది. ప్రస్తుతం అంజలి పిక్స్ సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.